## క్లుప్తంగా

### చెట్టును ఢీకొన్న కారు

- నలుగురికి గాయాలు



చెట్టుకు ఢీకొన్న కారు ముందుభాగం

**వెలిగండ్ల:** మండలంలోని వెదుళ్లచెరువులో బుధవారం రాత్రి జరిగిన ఓ వివాహానికి హను మంతునిపాడు మండలానికి చెందిన నలుగురు వెళ్లి వస్తున్నారు. మార్గమధ్యంలో కారు అదు పుతప్పి చెట్టును ఢీకొంది. ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. ప్రమాదం గురించి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

### ఇంటింటికీ కుళాయితో తీరనున్న వెతలు

**హనుమంతునిపాడు:** ఇంటింటికీ కుళాయి పైపులైన్ ఏర్పాటుతో కూటాగుండ్ల ఎస్సీ కాలనీలో 40 కుటుంబాలకు తాగునీటి సమస్య తీరనుంది. పైపు లైన్ పనులు, ఇంటింటికీ కుళాయి ఏర్పాటు పనులు గురువారం నిర్వహించారు. గత నెలలో కూటాగుండ్ల ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కాలనీలో గడప గడ పకు వెళ్లిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాద వ్‌కు తాగునీటికి, వాడుకనీటి సమస్యతో అవస్థలు పడుతున్నాయని కాలనీ మహిళలు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఎంపీపీ గ్రాంట్ నుంచి రూ.3 లక్షలు మంజూరు చేయించారు. గ్రామ సర్పంచ్ గాలం రామక్రిష్ణ వెంటనే కాలనీలో బోరు ఏర్పాటు చేయించారు. బోరు మోటార్ బిగించి కాలనీలో పైపులైన్లు ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయిస్తున్నారు. నీటి సమస్యను పరి ష్కరించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఎంపీపీ గాయం సావిత్రి, సర్పంచ్ గాలం రామకృ ష్ణకి కృతజ్ఞతలు తెలిపారు.

### శాఖాహారం ఆరోగ్యానికి శ్రేష్ఠం

**పామూరు:** శాఖాహారం మానవాళి ఆరోగ్యానికి ఎంతో శ్రేష్ఠమని పత్రిసాయి పిరమిడ్ ధ్యానకేం ద్రం సమన్వయకర్త పందిటి అల్లూరయ్య, అధ్య క్షుడు గుత్తి రమణయ్య అన్నారు. పత్రిసాయి పిరమిడ్ ధ్యానకేంద్రం ఆధ్వర్యంలో గురువారం పామూరు ప్రధాన వీధుల్లో శాఖాహారం ఆవశ్యక తపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసాహారం కంటే శాఖాహార భోజనం ఎంతో ఆరోగ్యదాయక మన్నారు. ప్రతి వ్యక్తి శాఖాహారాన్నే భుజించాలని సూచించారు. జంతుబలులు ఆపి మాంసా హారాన్ని నిలిపివేయాలన్నారు. ఈసందర్భంగా శాఖాహారం వల్ల ప్రయోజనాలను వివరించారు. అనంతరం సాగార్జునసాగర్‌కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ సతీష్ స్థానిక పిరమిడ్ ధ్యానకేం ద్రంలో ఆత్మజ్ఞానం, ధ్యానం, యోగాపై ప్రత్యేక శిక్ష ణ, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిరు పతిరెడ్డి, మస్తానమ్మ, వాణి పాల్గొన్నారు.

### జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

**పీసీపల్లి:** మండలంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్క రికీ పని కల్పించాలని ఏపీఓ రాంబాబు అన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో గురువారం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కనిగిరి క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి రోజు 3000 మందికి పనులు కల్పించాలన్నారు. ఏవైనా అవకతవకలకు పాల్ప డితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. మార్చి చివరి నాటికి 108000 పనిది నాలు నమోదు చేయాలన్నారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందికి ప్రథమ చికిత్స కిట్లను అందజేశారు.

### రెండు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు

**టంగుటూరు:** స్థానిక పోలీసు స్టేషన్లో రెండు ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైనట్లు ఎస్సై ఖాదర్‌బాషా గురు వారం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. బుర్రి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో హిందీ ఉపాధ్యా యులు సుజాత, సీపీఐ నాయకులు ఎర్రి ప్రభాక ర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేశామని చెప్పారు. అలాగే బాలుర గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుష్ప, సౌజన్య, నాగలక్ష్మి, మంజులపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు. ఈ రెండు కేసులపై డీఎస్పీ విచారణ చేపట్ట నున్నారని చెప్పారు.



జమ్ములపాలెం 1,116 శివలింగాల వేదిక



విద్యుత్ దీపాలంకరణలో పాకల రామలింగేశ్వరస్వామి దేవస్థానం



శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి మూల విరాట్

# మహా శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవాలు, ప్రత్యేక పూజలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. చారిత్రక పుణ్యక్షేత్రాలు, శైవాలయాలను శోభాయమానంగా అలంకరించి, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. కళ్యాణోత్సవం , హోమాలు, కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయాల కమిటీలు, దేవదాయ శాఖ అధికారులు, అర్చకులు వివరించారు.

* * *

**పొన్నలూరు:** దక్షిణాది త్రివేణి సంగమంగా భక్తులు భావించే సంగమేశ్వరం ఆలయం శివరాత్రి బ్రహ్మో త్సవాలకు ముస్తాబైంది. రాష్ట్రంలోని పలు ప్రాం తాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటారు. ఈ ఏడాది దాతల సహకారంతో స్వామి వారి నైవేద్యాలు తయారు చేయడానికి ప్రత్యేకంగా పాకశాల, అలాగే హోమాలు చేయడానికి యాగశాల నిర్మించారు. క్యూలో భక్తులకు ఎండ తగలకుండా రేకుల కప్పు ఏర్పాటు చేసి, ఆలయానికి అందంగా రంగులు వేశారు. పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు నెట్టుకోకుండా బారికేడ్లు నిర్మించారు. ఉత్స వాల సందర్భంగా 22 వరకు బస్ సర్వీసులు కేటాయించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో అన్నదానానికి ఏర్పాట్లు చేశారు. రాత్రి జాగారం చేసే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బూచిరాజు మాల్యాద్రి తెలిపారు.

**టంగుటూరు మండలంలో..**

**టంగుటూరు:** మండలంలోని జమ్ములపాలెంలో మహాశివలింగ సహిత పంచముఖేశ్వారాలయం, పసుకుదురు రామలింగేశ్వర స్వామి ఆలయాలు మహా శివరాత్రికి ముస్తాబయాయి. ఆలయాలల్లో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పసుకుదురు శివాలయంలో నూతనంగా నిర్మించిన గాలి గోపురానికి శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

**జరుగుమల్లి మండలంలో..**

**జరుగుమల్లి(సింగరాయకొండ):** జరుగుమల్లి మండ లంలోని కె.బిట్రగుంటలో ప్రసన్న కాలభైరవస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి, శనిత్రయోదశి పర్వదినాలను పురస్క రించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వాహకులు తమిళనాడు మాజీ సీఎస్ పాపి శెట్టి రామ్మోహనరావు తెలిపారు. ఆలయంలో ఉదయం 5 గంటల నుంచి అభిషేకాలు, విశేష హోమాలు, పూర్ణాహుతి, మధ్యాహ్నం 11.30 గం టల నుంచి అఖండ అన్నదానం నిర్వహించను న్నట్లు వివరించారు.

**సింగరాయకొండ మండలంలో..**

**సింగరాయకొండ:** పాకలలోని రామలింగేశ్వ రస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంక రించారు. ఈ ఆలయంలోని సైకత లింగాన్ని శ్రీరా ముడు ఇసుకతో స్వయంగా తయారుచేసి ప్రతిష్ఠించారని ప్రతీతి. మహా శివరాత్రి నాడు ఉదయం 6 గంటల నుంచి ఏకరుద్రాభిషేకం, 10 గంటలకు కళ్యాణోత్సవం, 12 గంటలకు అన్నదా నం, రాత్రికి పూలంగి సేవ, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చంద్రమౌళి వివరించారు.



పసుకుదురు శివాలయంలో నూతన గాలి గోపురం



కె.బిట్రగుంటలోని ప్రసన్న కాలభైరవస్వామి దేవస్థానం



సంగమేశ్వరస్వామి

## శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**సీఎస్‌పురం:** మండలంలోని పెదరాజుపాలెం, నలజనంపాడు, పామూరుపల్లి గ్రామాల కూడ లిలో వెలసిన కూడలి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు గురు వారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 19వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గణపతి పూజతో ఉత్సవాలు మొదలయ్యాయి. గణపతిపూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణకు, సుబ్ర హ్మణ్య స్వామి సహస్ర నామార్చన, అష్టోత్తర పూజలు తదితర పూజలు చేశారు. మహా శివ రాత్రి ఉత్సవ కమిటీ పర్యవేక్షణలో ఆలయ పూజారి సుసర్ల రామకృష్ణ శర్మ కూడలి సంగమే శ్వరునికి పూజలు చేపట్టారు.

**సీఎస్‌పురం:** మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా మండలంలోని అయ్యలూరివారిపల్లి సమీపంలో వెలసిన తిరుమలనాథ స్వామి ఆల యంలో ఈ నెల 18న ప్రత్యేక పూజలు నిర్వ హించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తులబందుల చలమయ్య నాయుడు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక పూజ లతో పాటు శ్రీదేవి భూదేవి సమేత తిరుమల నాథ స్వామికి పంచామృత అభిషేకం, నాగేంద్ర స్వామి పుట్టకు పూజలు, గో పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**రేపు అన్నదానం**

**పామూరు:** మహాశివరాత్రి పర్వదినం సందర్భం గా కాశీనాయన రెడ్లసంక్షేమ సంఘం ఆధ్వర్యం లో శనివారం సీఎస్‌పురం మండలం భైరవకో నలో ఉదయం 10.30 గంటల నుండి అన్న దానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలి పారు. పామూరు మండలం అనుమునిగిరి క్షేత్రంలో శనివారం రాత్రికి 7 గంటల నుంచి అన్నదానం నిర్వహిస్తామన్నారు.



కూడలి సంగమేశ్వరునికి పూజలు చేస్తున్న ఆలయ పూజారి రామకృష్ణశర్మ

# ఆలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

**సీఎస్‌పురం:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యక్షే త్రాలను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు దర్శి డీఎస్పీ నారాయణస్వా మిరెడ్డి తెలిపారు. మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన భైర వకోన, నారాయణస్వామి ఆలయాలను గురువారం ఆయన సందర్శించారు. ఆలయాల పరిసరాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఏర్పాట్ల గురించి ఆయా ఆలయాల ట్రస్టు బోర్డు చైర్మన్లు దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దురమణారెడ్డిలతో సమీ క్షించారు. భైరవకోన, నారాయణస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. పూజల అనంతరం డీఎస్పీ, సీఐలను సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రికి ప్రధానంగా భైరవకోన, నారాయణస్వామి ఆలయాలను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ఆలయాల వద్ద కట్టు దిట్ట మైన భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్పెషల్ పార్టీ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆలయాల ట్రస్టుబోర్డు చైర్మన్లు దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు రమణారెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, సిద్దువెంకటరెడ్డి, పామూరు సీఐ కె.శ్రీనివాసరావు, ఎస్సై పి.అనిల్‌కుమార్ ఉన్నారు.



నారాయణస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న డీఎస్పీ, సీఐ

# వారంలో పొగాకు వేలం

- నేడు కొండపిలో పొగాకు రైతులతో బోర్డు అధికారుల సమావేశం
- సరాసరి ధర కేజీ రూ.200 ఇవ్వాలంటున్న రైతులు



కొండపి పొగాకు వేలంకేంద్రం

**కొండపి:** మరో వారం రోజుల్లో అంటే ఫిబ్రవరి 24వ తేదీ నుం చి కొండపి వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పొగాకు ధర, ఒక్కో రౌం డ్‌లో ఎన్ని బేళ్ల విక్రయానికి అనుమతి ఇవ్వాలి తదితర అంశా లపై చర్చించేందుకు కొండపి వేలం కేంద్రంలో శుక్రవారం సాయంత్రం రైతులతో వేలం కేంద్రం అధికారులు సమావేశం నిర్వహించనున్నారు. కొండపి వేలం కేంద్రం పరిధిలో ఈ ఏడాది 9.8 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు టుబాకో బోర్డు అనుమతి ఇచ్చింది. ఒక్కో బ్యారన్‌కు 300 కేజీల వరకు అదనంగా పొగాకు విక్రయించేందుకు బోర్డు అనుమతులు మంజూరు చేసింది. తేలిక నేలల బ్యారన్‌కు 33.50 క్వింటాళ్ల నుంచి 36.50 క్వింటాళ్లు, నల్లరేగడి నేలల బ్యారన్‌కు 32.50 క్వింటాళ్ల నుంచి 35.50 క్వింటాళ్ల వరకు పెంచినట్లు వేలం కేం ద్రం అధికారి ఎస్.రామారావు తెలిపారు. కొండపి వేలం కేం ద్రం పరిధిలో ఈ ఏడాది 6,400 హెక్టార్లలో పొగాకు సాగుకు బోర్డు అనుమతి ఇవ్వగా.. 7,252 హెక్టార్లలో పొగాకు సాగు చే సినట్లు అంచనా. అయితే ఈ ఏడాది నాట్ల దశ నుంచే పొగాకు రైతులు కష్టాలు ఎదుర్కొన్నారు. మాండూస్ తుఫాన్ ప్రభావం తో 500 హెక్టార్లలో పంట దెబ్బతినడంతో రెండు పర్యాయాలు పొగనాట్లు వేసి ఇబ్బంది పడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఈ దఫా పొగాకు సాగు ఖర్చు బ్యారన్‌కు 30 శాతం పెరిగింది. గత ఏడాది బ్యారన్ పొగాకు సాగుకు రూ.5 లక్షల నుంచి రూ.5.5 లక్షల వరకు ఖర్చు కాగా ఈసారి రూ.7 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ఖర్చులు భారీగా పెరిగిన దృష్ట్యా ఈ ఏడాది సరాసరి ధర రూ.200 తగ్గకుండా ఇస్తే గిట్టుబాటు అవుతుం దని రైతులు కోరుతున్నారు. తొలి రౌండ్ నుంచే బ్యారన్‌కు 5 బేళ్ల విక్రయానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### భక్తిశ్రద్ధలతో చండీహోమం పూజలు

**సీఎస్‌పురం:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో గురువారం చండీహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 12 నుంచి నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా గురువారం చండీహోమం నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, పుణ్యాహవచనం, వేద పారాయణం, దత్తాత్రేయ హోమం, లఘు పూర్ణాహుతి, దీక్షా హవనం, సరస్వతీ సూక్త పారాయణం నిర్వహించారు. రాత్రికి శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామి, నారాయణస్వామి వారలకు గరుడ వాహన సేవ చేపట్టి గ్రామోత్సవం నిర్వహించారు. వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం, ఎగువ తంబళ్లపల్లె గ్రామా నికి సోముల ఆదిరెడ్డి, నారాయణమ్మ దంపతులు, ఆదినారా యణరెడ్డి, అనూష ఉభయ దాతలుగా పూజలు చేశారు.

### లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

- ఆర్డీఓ సందీప్ కుమార్

**కనిగిరి రూరల్:** లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్య నేరమని ఆర్డీఓ సందీప్‌కుమార్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్య లకు పాల్పడిన వైద్యులపై, ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు చేపడుతున్న భేటి టి బాచావో, భేటి పడావో, సేవ్ గర్ల్ చైల్డ్ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎన్జీవో, స్వచ్ఛంద సంస్థలు, అధికా రులు సమన్వయంతో పనిచేసి అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. ఆడపిల్ల, శిశు మరణాలను తగ్గించాలని పిలుపు నిచ్చారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఎం డాక్టర్ కె.సృ జన, కనిగిరి కోర్టు ఏపీపీ కే జ్యోతి, హెచ్‌ఎం పాడు ఎస్సై ఎస్‌కే పావని, పారాలీగల్ వలంటీర్స్, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మంద్రు రమేష్, పి. నవకుమార్, ఓ చిన్నములు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

**కొండపి:** పొగాకు సాగులో రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధ తులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని కొండపి వేలం కేంద్రం అధికారి ఎస్.రామారావు తెలిపారు. గురువారం గుర్ర ప్పడియ గ్రామంలో గురువారం పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పొగాకు సాగు నియం త్రణ, అన్యపదార్థాలు తొలగించడం, గ్రేడింగ్ తదితర అంశా లపై రైతులకు అవగాహన కల్పించారు. ఆకు రెలిచే సమయం లో పురుగు మందులు పిచికారీ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ గ్రేడ్ అధికారి సాయికుమార్, ఐటీసీ శాస్త్రవేత్త పి.వెంకటేశ్వరరావు, పొగాకు బోర్డు క్షేత్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### సంపద తయారీ కేంద్రాలతో ఆదాయం

**జరుగుమల్లి(సింగరాయకొండ):** చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను అభివృద్ధి చేసి పంచాయతీకి ఆదా యాన్ని సమకూర్చుకోవాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ పం చాయతీ కార్యదర్శులకు సూచించారు. జరుగుమల్లి మండ లంలోని పైడిపాడు, రెడ్డిపాలెంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పైడిపాడు గ్రామ సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో 18 నుంచి 35 ఏళ్లలోపు యువత వివరాలను నమోదు చేయాలని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల గురించి వివరించాలని సూచించారు. గర్భిణుల వివరాలు నమోదు చేయడంతో పాటు పోషకాహారం, టీకాలు, మందులు సక్రమంగా అం దుతున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

### శివరాత్రికి ఆలయాల వద్ద ఏర్పాట్లు

**కనిగిరి రూరల్:** శివరాత్రిని పురస్కరించుకుని శివాలయాల వద్ద అపరిశుభ్రత లేకుండా తక్షణ చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కొండపై ఉన్న విజయార్థండేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం పారిశుధ్య చర్యలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు లేకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చిల్లచెట్ల తొలగింపు, పారిశుధ్య చర్యలు చేపట్టారు. త్వరలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ కృషితో, సహకారంతో రోడ్లు, పార్క్, వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు దొరువు ప్రాంతంలో చేపడతామన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు గొంట్లా మల్లికా ర్జునరావు, రామసుబ్బయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అరుణోదర్, మున్సార్ తదితరులు పాల్గొన్నారు.

### కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

**కనిగిరి రూరల్:** ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో పనులు కల్పించాలని ఏపీడీ భాస్కర్‌రావు అన్నారు. స్థానిక కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి కూలీకి కనీసం రూ.257 గిట్టుబాటు అయ్యేలా పనులు చేయించాలన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు మెడికల్ కిట్లు అందచే శారు. ఏపీఓ, ఈసీ, టీఏ, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

### తెల్లరాయి తవ్వకంపై ప్రజాభిప్రాయ సేకరణ

**వెలిగండ్ల:** మండలంలోని పి.రాళ్లపల్లిలో తెల్లరాయి తవ్వ కంపై ప్రజాభిప్రాయ సేకరణ ఆర్‌డీఓ సందీప్‌కుమార్ ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహిం చారు. ఆ గ్రామంలో సర్వే నం .466/పీలో 24 ఎకరాలు తెల్ల రాయి తవ్వకంపై గ్రామ ప్రజ లతో మైనింగ్ అధికారులు, ఆర్‌డీఓ, తహసీల్దార్ సమా వేశం నిర్వహించి ప్రజల అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఎస్సై మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రాళ్లపల్లిలో ప్రజాభిప్రాయం సేకరిస్తున్న ఆర్‌డీఓ సందీప్‌కుమార్

### సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

**కనిగిరి రూరల్:** సమగ్ర అభివృద్ధి ల్యాండ్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వార్డు ఎమ్యునిటీ, ఎఎన్ఎం మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 0–5 ఏళ్ల పిల్లలు, 6–19 పిల్లలు వారిపై జరిగే సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ సర్వేను సూక్ష్మంగా పూర్తి చేయాలన్నారు. జగనన్న లే అవుట్ కాలనీల్లో స్లాబ్ లెవల్ పూర్తి అయిన గృహాల లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో వెంటనే రుణాలు పూర్తి చేయాలన్నారు. లే అవుట్ కాలనీల్లో అన్ని మౌలిక వసతులను ఉగాది నాటికి అం దించి లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు జరిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ డీఈ కోటిరెడ్డి, సచివాలయ ఎమ్యునిటీ అధికారులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.